**స్వరాజ్యాధికారి మాసము** **22.03.2017**

## స్వరాజ్యాధికారి -4

**1. స్వమానము** – నేను మన్‌జీత్ సో జగత్‌జీత్‌ను.

– నా సర్వ స్థూల మరియు సూక్ష్మ కర్మేంద్రియాలకు... నేను ఆత్మను రాజును... అన్ని కర్మేంద్రియాలు నా ఆజ్ఞాకారి పిల్లలు... నా మనసు మరియు బుద్ధి పరమాత్మ శ్రీమతం అనుసారంగా నడుచుకుంటున్నాయి... ఈశ్వరీయ మతమే కళ్యాణకారి, కనుక భగవంతుడు చెప్పేదే మీరు ఆలోచించాలి అని నేను సూక్ష్మ కర్మేంద్రియాలకు అర్థం చేయించాను...

**2. యోగాభ్యాసం** –

1. నేను మన్‌జీత్ సో జగత్‌జీత్‌ను.... దీని నిరంతర అభ్యాసం ద్వారా నషాలో ఉండండి...
2. రోజంతటిలో ఎప్పుడు 'నేను' అన్న పదాన్ని ఉపయోగించినా 'నేను ఆత్మను' అన్న స్మృతిలో స్థితులవ్వండి... అలాగే అందరినీ ఆత్మిక దృష్టితో చూడండి మరియు వ్యవహరించండి...
3. ఎప్పుడు క్రిందకు చూసినా నలువైపుల మెరుస్తున్న ఆత్మలు కనిపించాలి. పైకి చూసినప్పుడు సర్వశక్తిమంతుడైన జ్ఞాన సూర్యుడిని చూడాలి అన్న స్మృతి నిరంతరం ఉండాలి... ఇది తప్ప మనకు ప్రపంచంలో మరేదీ కనిపించకూడదు...

**3. ధారణ - పరచింతన, పరదర్శన మరియు అన్ని ప్రకారాల వ్యర్థము-నెగెటివ్ నుండి ముక్తి**

– **శివ భగవానువాచ** – 'పరదర్శన, పరచింతన, పరమతము మూడింటిని తొలగించి ఒక్క 'పర'పై శ్రద్ధ ఉంచండి –పరఉపకారము'.

– వ్యర్థము మరియు నెగెటివ్‌ను అవాయిడ్ చేస్తే పరమాత్మ అవార్డు లభిస్తుంది.'

– స్వ చింతన ఉన్నతికి సోపానము, పరచింతన పతనానికి మూలము.

**4. చింతన** -

– వ్యర్థము మరియు నెగెటివ్ సంకల్పాలు ఎందుకు వస్తాయి?

– వ్యర్థము మరియు నెగెటివ్ సంకల్పాల బీజము ఎక్కడ ఉంది?

– వ్యర్థము మరియు నెగెటివ్ సంకల్పాలను సమర్థము మరియు పాజిటివ్‌లోకి మార్చుకోవడమెలా?

**5. స్వరాజ్యాధికారుల కొరకు** – ప్రియమైన స్వరాజ్యాధికారులారా! ఎవరైతే తమ స్థూల మరియు సూక్ష్మ కర్మేంద్రియాలపై రాజ్యం చేస్తారో వారే స్వరాజ్యాధికారులు. మనం ఎంత సమయం మరియు ఎంత శక్తితో కర్మేంద్రియాలపై అధికారిగా ఉంటామో అంతగా భవిష్యత్తులో రాజ్య అధికారము లభిస్తుంది. ఒకవేళ ఈ ఒక్క జన్మ సదా అధికారిగా అవ్వకపోతే భవిష్య 21 జన్మలు ఎలా రాజ్యం చెయ్యగలము? నేను సదా స్వరాజ్యాధికారిగా ఉన్నానా లేక అప్పుడప్పుడూ ఉన్నానా ? మనసు నన్ను నడిపిస్తుందా లేక నేను మనసును నడిపిస్తున్నానా అని పరిశీలించుకోండి.